## చికిత్స పొందుతూ యువకుడి మృతి

జైపూర్, డిసెంబర్ 1: మండలంలోని శెట్‌పల్లి గ్రామానికి చెందిన ఆసంపల్లి సాయితరుణ్ (22) అను యువకుడు వారంరోజుల క్రితం పురుగుల మందు సేవించగా శుక్రవారం హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ మృతి చెందాడు. వారం క్రితం పురుగు మందు సేవించిన సాయితరుణ్‌ను మంచిర్యాల ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విష మించడంతో మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ తరలించారు. ఏడాది క్రితం గ్రామానికి చెందిన జ్యోతికని ప్రేమించి పెళ్ళి చేసుకోగా నెల రోజుల క్రితం ఆమె రక్తహీనతతో మృతి చెందింది. జ్యోతిక మృతితో మనస్తాపానికి గురైన సాయితరుణ్ పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడు సీసీసీ నస్పూర్‌లో నివాసం ఉంటుండగా మృతదేహాన్ని శెట్‌పల్లికి తీసుకువచ్చారు.




WANTED

★ త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9160900024 / 9640400073.
NT-314353-All

★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.




# గిరిజనుల వారధి కల నెరవేరింది..

- **నాడు కర్ర వంతెనపై రాకపోకలు..**
- **నేడు తొలిగిన గిరిజనుల అవస్థలు..**

దండేపల్లి, డిసెంబర్1: మండలంలోని రాజుగూడ గ్రామపంచాయతీ పరిధిలోని కుంటలగూడెం(కట్ట) ఓ మారుమూల గిరిజన గ్రామం.అడవికి దగ్గరగా...బాహ్య ప్రపంచానికి దూరంగా ఉంటుంది.200 మంది వరకు జనాభా ఉన్న గూడానికి రహదారి సౌకర్యం లేక వారు పడ్డ ఇబ్బందులు అన్ని ఇన్ని కావు... కడెం ప్రాజెక్టు నుంచి అధికారులు కాలువలోకి నీళ్లు వదలితే గూడెం వాసులు బిక్కు బిక్కు మంటూ గూడెంలోనే ఉండాల్సిన పరిస్థితి.అత్యవసర పరిస్థితులు ఎదురయితే మూడు, నాలుగు కిలో మీటర్లు తిరిగి కాలువ దాటాల్సిన పరిస్థితి.గతంలో ఎవ్వరికి చెప్పుకున్నా సమస్య పరిష్కారం కాక తలో చేయి వేసుకొని కాలువపై వెదురు బొంగులతో కర్ర వంతెన నిర్మించుకొని రాక పోకలు కొనసాగించేవారు.కర్ర వంతెన పై నుండి ఒక గిరిజనుడు కాలువలో పడి మరణించడం, పలువురు గాయపడిన సంఘటనలు కూడా ఉన్నాయి.స్వరాష్ట్రం సాధించుకున్నాక గిరిజనుల కల సాకారమైంది. ఐదేండ్ల క్రితం స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సహకారంతో కాలువపై వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.36.50 లక్షలు మంజూరు చేయడం,వంతెన పనులు చకచకా పూర్తి కావడంతో గూడెం వాసుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది.

**• భయం భయంగా కర్ర వంతెన దాటుతూ..**

దండేపల్లి మండలంలోని రాజుగూడ జీపీ పరిధిలోని కుంటల గూడెం(కట్ట) గిరిజనులు బాహ్య ప్రపంచంతో సంబంధాలు పెట్టుకోవాలంటే కడెం ప్రధాన కాలువ దాటాల్సిందే.గూడెం నుండి విద్యార్థులు పాఠశాల, కళాశాలకు రావాలన్నా, నిత్యవసరాలు కొనుగోలు చేయాలన్నా, వైద్య సౌకర్యాలు పొందాలన్నా, ఫించన్, రేషన్ తీసుకోవాలన్నా కాలువ దాటాల్సిందే.ఎవరైనా అనారోగ్యం పాలైతే గూడానికి 108 చేరుకోలేని పరిస్థితి. గర్భిణీలను 102 వాహనంలో వైద్యపరీక్షలకు తీసుకువెళ్లాలన్నా కర్ర వంతెనపై నుండి జాగ్రత్తగా దాటాల్సిందే.ఏ మాత్రం అదుపు తప్పినా ప్రాణాలు గాలిలో కలవాల్సిందే.ప్రభుత్వాలు, పాలకులు మారినప్పటికీ గూడెం వాసుల వారధి కల సాకారం కాలేదు. ష్ట్రం ఏర్పాటు కావడం, బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడంతో గూడెం రూపు రేఖలు మారిపోయాయి.గిరిజనుల అభివృద్ధికి సర్కారు పెద్దపీట వేయడంతో దశాబ్దాల కాలంగా పేరుకు పోయిన సమస్యకు మోక్షం లభించింది.



ప్రస్తుతం పూర్తయిన కొత్త వంతెన

**• రూ.36.50 లక్షల ఐటీడీఏ నిధులు.**

కర్ర వంతెనపై నుండి గిరిజనుడు కాలువలో పడి మరణించడం, పలువురు కాలువలో పడి తీవ్రంగా గాయపడటంతో గూడెం వాసుల కష్టాలు బీఆర్ఎస్ ప్రభుత్వం గుర్తించి రూ.36.50 లక్షల ఐటీడీఏ నిధులు మంజూరు చేసింది.స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధుల చొరవతో గుత్తేదారు పనులు పూర్తి చేయడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.దీంతో గిరిజనుల దశాబ్దాల కల నేరింది.ఇప్పుడు గూడెం నుండి ఇతర గ్రామాలకు వెళ్లాలన్నా, బయటి గ్రామాల ప్రజలకు ఇక్కడికి రావాలన్నా ఇబ్బందులు తొలగిపోయాయి.ఇది తెలంగాణ సర్కారు వల్లే సాధ్యమయిందని గూడెం వాసులు అంటున్నారు.

### ఇబ్బందులు తొలిగినయ్



వర్షాకాలం వచ్చిందంటే చాలా కష్టాలు మొదలయ్యేవి. పంటకు నీళ్లు ఇడిసినప్పుడు కడెం కాలువ పొంగిపొర్లేది. నిండుగా కాలువ పారినప్పుడు కర్ర వంతెన మీది నుండి భయం భయంగా దాటేవాళ్లం.కాలువ అవుతలి పొలానికి వెళ్లాలన్నా....వేరే ఊరోళ్లు మా గూడానికి రావాలన్నా ఇబ్బందులు ఉండేవి.సర్కారు మా సమస్యను గుర్తించి వంతెన కట్టింది.ఇప్పుడు మా కష్టాలు తీరినయ్

**-మొడితె లింగన్న, గ్రామస్తుడు,కుంటలగూడెం.**

### రుణపడి ఉంటాం-ఏదుల భీమక్క-కుంటలగూడెం.



కడెం కాలువపై వంతెన పూర్తి చేసిన సర్కారుకు రుణపడి ఉంటాం. మా గూడెం కష్టాలు ఇక నుండి తీరినట్లే.పిల్లలు బడికి పోవాలన్నా, రేషన్, ఫించన్ తీసుకోవాలన్నా, పొలానికి పోవాలన్నా ఎన్నో ఇబ్బందులు పడ్డాం.బ్రిడ్జి పూర్తి చేసి, గిరిజన బిడ్డలను ఆదుకున్న సర్కారును ఎన్నటికి మరువం.

**- ఏదుల భీమక్క-కుంటలగూడ.**

## ఎయిడ్స్ నివారణ అందరి బాధ్యత




ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో తుకారాం భట్

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, డిసెంబర్ 1: ఎయిడ్స్ నివారణ అందరి బాధ్యత అని డీఎంహెచ్‌వో తుకారాం భట్ అన్నారు. శుక్రవారం ప్రపంచ ఎయిడ్స్ డే ను జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎయిడ్స్ వ్యాప్తిని అరికట్టడానికి జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాల్లో గత ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు 23190 మందికి పరీక్షలు నిర్వహించగా 32 మందికి వ్యాధి ఉన్నట్లు తేలినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకి వ్యాస రచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన వారికి మెమంటో, సర్టిఫికేట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ చెన్నకేశరావ్ అడా వైద్యధికారి కే.వినోదకుమార్, డీపీవో ధరమ్ సింగ్, హెచ్ ఈ రషీద్ తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ యూత్ కోఆర్డినేటర్ రమేశ్, ఐ సీటీసీ కౌన్సిలర్ మీస సతీశ్, హరీశ్, ల్యాబ్ టెక్నీషియన్ రాజశేఖర్,రఫీ చేతన స్వచ్ఛంద సంస్థ ప్రోగ్రాం మేనేజర్ సతీశ్, శ్రీ సాయి మహిళా మండలి ప్రోగ్రాం మేనేజర్ ఈర్ల సునిల్ రాజశేఖర్, విద్యార్థులు పాల్గొన్నారు.

**• బెజ్జూర్‌లో..**

బెజ్జూర్, నవంబర్ 1 : అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా శుక్రవారం వైద్యాధికారి అవినాశ్ ఆధ్వర్యంలో ఎయిడ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని ప్రధాన వీదులగుండా ర్యాలీ నిర్వహిస్తూ వ్యాధి సోకకుండా ముందు జాగ్రత చర్యల గురించి నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ ఏరియాలో వైద్యాధికారి మాట్లాడుతూ ఎయిడ్స్ అంటువ్యాది కాదని ప్రజలకు అవగాహన కల్పించారు. సూపర్ వేజర్ కమల, ఎల్‌టి దిలీప్ కుమార్, స్టాఫ్ నర్సు సుజాత, ఏఎన్ఎంలు రాంబాయి, స్వరూప, మేఘన, ఆశా వర్కర్లు, సిబ్బంధి పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

జైపూర్, డిసెంబర్ 01: జైపూర్ పోలీస్‌స్టేషన్ పరిదిలోని శెట్‌పల్లి గ్రామానికి చెందిన కోరకొప్పుల నరహరి (27) అను యువకుడు శుక్రవారం తెల్లవారుజామున చింతచెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రైవేటు ఉద్యోగం చేస్తూ హైదరాబాద్‌లో నివాసముంటున్న నరహరి ఓటింగ్ నిమిత్తం బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి గ్రామానికి వచ్చాడు. ఓటింగ్ అనంతరం శుక్రవారం తన కూతురు, అల్లుడుకూడా హైదరాబాద్ వెళ్లాల్సి ఉండగా నరహరిని ఇంట్లో నుంచి లేపేందుకు చూడగా ఇంట్లో లేడు చుట్టు పక్కల వెతకగా సమీపంలోని చెట్టుకు ఉరివేసుకుని మృతి చెంది ఉన్నట్లు తెలిపారు. మృతుడికి భార్య ధనలక్ష్మి, 13 రోజుల పాప ఉంది. కాగా హైదరాబాద్‌లోని ప్రైవేటు సంస్థలో పని చేస్తున్న మృతుడు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నట్లు తెలిపారు. తండ్రి రఘునందన్ ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి



నవనందుల ప్రణీత్(ఫైల్)

మందమర్రి రూరల్, డిసెంబర్ 1: అనుమానాస్పద స్థితిలో విద్యార్థి మృతి చెందిన ఘటన మందమర్రి మండల పరిధిలోని అందుగుపేట గ్రామంలో చోటుచేసుకుంది. మందమర్రి ఎస్సై చంద్రకుమార్ తెలిపిన ప్రకారం.. మండల పరిధిలోని అందుగులపేట గ్రామానికి చెందిన నవనందుల ప్రణీత్(13) అనే విద్యార్థి తన స్నేహితులు మహేశ్, అక్షిత్‌లతో కలిసి బైక్‌పై గురువారం గ్రామ సమీపంలోని ఎర్రచెరువు వద్దకు వెళ్లారు. కొద్ది సేపటి తర్వాత మహేశ్, అక్షిత్‌లు ఇంటికి తిరిగి వచ్చారు. రాత్రి అయినా ప్రణీత్ రాక పోవడంతో కుటుంబ సభ్యులు స్నేహితులను నిలదీశారు. ప్రణీత్ చెరువులో పడి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో కన్నీరుమున్నీరుగా విలపించిన కుటుంబ సభ్యులు చెరువు వద్దకు వెళ్లారు. శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృత దేహాన్ని వెలికి తీసి కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చంద్రకుమార్ తెలిపారు. ప్రవీణ్ భీమారంలో గల గురుకుల పాఠశాలలో ఏడో తరగతి చదువుతున్నట్లు ఆయన తెలిపారు.

## మద్యానికి బానిసై కార్మికుడు ..

శ్రీరాంపూర్, డిసెంబర్ 1: శ్రీరాంపూర్ ఏరియా బస్టాండ్ సమీపంలో కాదాసి ప్రసాద్ (40) సింగరేణి కార్మికుడు మృతి చెంది ఉన్నాడు. స్థానికుల కథనం ప్రకారం వాటర్ ట్యాంక్ ఏరియాలో నివాసం ఉండే ప్రసాద్ గత కొంత కాలంగా మద్యానికి బానిసై, బార్యతో విడిపోయి ఉంటున్నారు. దాంతో ఒంటరి తనంతో అతిగా మద్యసేవిస్తున్నాడని తెలిసింది. స్థానికి ఎస్ఆర్‌పీ 3గనిలో పని చేస్తున్నాడు. శుక్రవారం బస్టాండ్ సమీపంలో ప్రసాద్ మృతి చెంది ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు పోలీసులకు సమాచారం అందించారు. మృతికి గల కారణాలు తెలయడం లేదు.